63

## భాగం 4 (14:1-15:13):

# "ఆయన అడుగు జాడలలో"

# (15:1-13)

1896లో Charles Sheldon ఒక మత సంబంధమైన నవలు వ్రాశాడు, అది ప్రామాణికంగా రూపొందింది: (దాని పేరు) "*ఆయన అడుగు జాడలలో.*"[1] ఈ రచనకు పేరు 1 పేతురు 2:21నుండి తీయబడింది: "ఇందుకు మీరు పిలువబడితిరి. క్రీస్తు కూడ మీకొరకు బాధపడి, మీరు *తన అడుగుజాడలయందు* నడుచుకొనునట్లు మీకు మాదిరియుంచిపోయెను" (నొక్కి చెప్పింది నాది). స్థానిక సంఘ సభ్యులందరు ఏ నిర్ణయమైనా చేయక ముందు, "యేసైతే ఏమి చేస్తారు?" అని అడగడానికి ప్రమాణం చేసిన కథను ఆ పుస్తకం తెలుపుతుంది.[2]

కష్టాలను మనం ఎదుర్కునేటప్పుడు "యేసైతే ఏమి చేస్తారు?" అని అడగడం విలువగలదైయుంటుంది – కాని ప్రతి పరిస్థితిలోను యేసు ఏమి చేస్తారో నిశ్చయంగా మనకు తెలియదు. చర్చలో ఉన్న మాంసం తినే ప్రశ్నలో, మనం *తెలిసికోగలం.* రోమా 15:1–13లో, యేసు ఏమి చేస్తారో పౌలు మనకు తెలిపాడు. మన మూల వాక్యంలో ఎంత తరచుగా యేసువారికి రెఫరెన్సు చేయబడిందో గమనించు. ఆయన దాదాపుగా ప్రతి వచనంలోను ప్రస్తావించబడ్డారు, మరియు ఆయన మాదిరికి ప్రత్యేకమైన దృష్టి యివ్వబడింది. ఉదాహరణకు, వచనాలు 3, 7లను గమనించు: "క్రీస్తుకూడ తన్నుతాను సంతోషపరచుకొనలేదు గాని"; "కాబట్టి క్రీస్తు మిమ్మును చేర్చుకొనిన ప్రకారము … మీరును ఒకనినొకడు చేర్చుకొనుడి." ఇంతకు పౌలు చెప్ప వచ్చేదేమంటే, "ఈ విషయంలో, యేసు అడుగుజాడలలో నడవండి." ఈ పాఠం గుండ మనం వెళ్లేటప్పుడు, "ఇతర క్రైస్తవులతో నాకు గల సంబంధంలో, *నేను* యేసువారి అడుగుజాడలలో నడుస్తున్నానా?" అని నిన్ను నీవు ప్రశ్నించుకో.

## ఇతరులను సంతోషపరచు (15:1-6)

### ఇతరులకు యిది అవసరం గనుక (1, 2 వచనాలు)

అధ్యాయం 15 "కాగా" అనే మాటతో ఆరంభమౌతుంది, పౌలు అభిప్రాయాలకు సంబంధించిన తన ఆలోచనలను అధ్యాయం 14నుండి కొనసాగిస్తున్నట్టు యిది సూచిస్తుంది. "కాగా బలవంతులమైన మనము … బలహీనుల దౌర్భల్యములను

భరించుటకు బద్ధులమైయున్నాము" (1ఎ వచనం). తినడం అంగీకారమేనని గ్రహించినవారు "బలవంతులు," "కాగా బలవంతులమైన మనము" అంటూ పౌలు తన్నుతాను బలవంతులతో పాటు గుర్తించుకొంటున్నాడు.

14:1–4లోని మన చర్చలో గుర్తించినట్లు, "బలవంతుల" మీద భారమైన బాధ్యతలను మోపాడు. "బలహీనులైనవారు" చేయగలిగిన దానికంటెను, "బలవంతులు" తమ మనస్సాక్షిని బాధించుకొనకుండడం సులభమౌతున్నందున కాబోలు. "బద్ధులమై" అనే పదం *opheilo* నుండి తర్జుమా చేయబడింది, అంటే "రుణపడియున్నామని" అర్థం.[3] అప్పుగా రుణపడియున్నదాన్ని అది సూచిస్తుంది. ఈ పదం యొక్క రూపాలను 1:14లోను, 8:12లోను "under obligation" అంటూ NASB తర్జుమా చేస్తుంది.[4] తాను చూపించే బాధ్యత ఇష్టానికి సంబంధించింది కాదని అతడు నొక్కి చెప్పుతున్నాడు. "బలవంతులు" ప్రభువునకు లోబడగోరినట్టయితే, ఆయన చెప్పింది వారు చేయవలసియుంటుంది.

"బలవంతులు" "బలహీనులకు" ఏ విషయంలో రుణపడియుంటారు? మొదటికి, "బలవంతుల దౌర్బల్యములను భరించుటకు బద్ధులైయున్నారు." ఈ సందర్భంలో "భరించుట" (*bastazo)* నుండి వచ్చింది. "కలసి భరించు" (సహించు) అనేది దాని అర్థం కాదు "భరించు అంటే, 'మోసికొనిపోవు, క్రింద బలముగానుండు' " అని అర్థమిస్తుంది.[5] (గలతీయులకు 6:2 చూడు.) నా అల్లుడు Dan నా మనుమడు Elijah చేయిపట్టుకొని మెట్లు దిగుటను నేర్పుతూ, వాడు పడకుండ జాగ్రత్త తీసుకొనడాన్ని నా మనస్సులో నేను చూస్తున్నాను. పెద్ద బిడ్డలు ముసలి తలిదండ్రుల చేతులు పట్టుకొని, చర్చ్ బిల్డింగ్‌లోనికి తోడుకొని వచ్చుటను కూడా నేను చూచాను. తమ్మును తాము సంతోషపెట్టుకొనక బలవంతులు బలహీనులకు యిలాటిది చేయాలి (1బి వచనం).

"బలహీనులని" వర్గీకరింపబడినవారి పట్ల "బలవంతులని" తమ్మును గూర్చి ఆలోచించేవారు అసహనంగా మారిపోతారు. "బలహీనులు" తమ్మును వెనుకకు లాగుతూ తమ వేగాన్ని తగ్గించుతున్నట్టు వారు తలంచుతారు. అంత బలంలేనివారికి సహాయము చేయడానికి తమకు బలము దేవుడు ప్రసాదించాడని నిజముగా బలవంతులైనవారు గ్రహించుతారు. వారి అంగలను బలహీనులైన తన సహోదరులకు సరి తూగునంతగా చూచుకుంటారు.

"బలవంతులు" "బలహీనులకు" మరో విషయంలో రుణపడియున్నారు. "బలవంతులు" "తమ్మును తాము సంతోషపరచుకొనకూడదని" పౌలు అన్నాడు. మానవ లక్షణాలలో బహు బలీయమైనది తన్నుతాను సంతోషపరచుకొన జూడడం – తాను కోరినది తినడం, తాను పోగోరిన చోటికి వెళ్లడం, తాను చేయగోరింది చేయడం. లౌకికమైన మనస్సు గలవాడి గురి తన్ను సంతోషపరచుననే వాటిని చేయడమై యుంటుంది, కాని "బలవంతులని" పౌలు పిలిచేవారి గురి ఆలాటిదైయుండరాదు. ఇతరుల క్షేమంకొరకు బలవంతులు తమ వ్యక్తిగతమైన సంతోషాన్ని కొన్నిసార్లు విడువ వలసి వస్తుంది. మధ్య రాత్రిలో శిశువు ఏడుస్తుంది. ఆ ఏడ్పును అలక్ష్యం చేసి తలిదండ్రులు నిదురించబోతారా? మంచి తలిదండ్రులైతే అలా చేయరు. వారు తమ సొంత సుఖాన్ని

వదులుకుంటారు ఆ శిశువు అవసరతను తీర్చడానికి ప్రయత్నిస్తారు. బలవంతులు బలహీనులపట్ల చేయవలసింది ఆలాటిది.

వ్యక్తిగతంగా మనకు సంతోషం కలిగించేదేదీ చేయకూడదని దాని అర్థమా? కాదు. కాని, ఇతరుల అవసరతలను పట్టించుకోకుండ మనకు ఏమి కావాలనుకుంటామో వాటిని తీర్చుకొనడానికి పట్టుపట్టడం అని దాని అర్థం. "వ్యక్తిగతమైన నా సంతోషాన్ని నేను వెదకడం యితరులను ఎలా బాధిస్తుంది?"

పౌలు దాన్ని యిలా అంటున్నాడు: "తన పొరుగువానికి ... మేలైనదానియందు అతనిని సంతోషపరచవలెను" (2ఎ వచనం). ఈ లేఖన భాగంలోని "పొరుగువాడు" "బలహీనుడైన" సహోదరుని[6] సూచిస్తుంది. దానివలన ఎదురు చూడబడే ఫలితమేమి? "తన పొరుగువానికి క్షేమాభివృద్ధి కలుగునట్లు మనలో ప్రతివాడును *మేలైన దానియందు అతనిని సంతోషపరచవలెను*" (2 వచనం; నొక్కి చెప్పింది నాది). "మేలైనది" (*agathos*) ఆత్మ సంబంధమైన మేలును సూచిస్తుంది. "క్షేమాభివృద్ధి" అనేది "కట్టు" అను పదంనుండి 14:19లో తర్జుమా చేయబడింది: *oikodome.* మనం స్వార్థ రహితంగాను, తోటి క్రైస్తవుల క్షేమమును గూర్చియు అక్కర కలిగియుండాలి. "ఆత్మ సంబంధంగా అతని బలపరచుటకును, కట్టుటకును" అని AB ఒక సహోదరునికి క్షేమాభివృద్ధి కలిగించుట అనే ఉద్దేశం వ్యక్తపరచబడింది. "['బలహీనులను'] బలమైన క్రైస్తవులయ్యేలా సహాయము చేయవలెనని" JB అంటుంది.[7]

"ఇతరులను సంతోషపరచుటకును," "మనుష్యులను సంతోషపెట్టువారై యుండుటకును" మధ్యగల వ్యత్యాసాన్ని మనం గమనింపవలసియుంది. తాను మనుష్యులను సంతోషపెట్టువాడు కాదని ఎల్లరును తెలిసికోవాలని పౌలు కోరాడు. గలతీయలోని క్రైస్తవులకు అతడు యిలా రాశాడు, "ఇప్పుడు నేను మనుష్యుల దయను సంపాదించుకొన జూచుచున్నానా దేవుని దయను సంపాదించుకొన జూచుచున్నానా? నేను మనుష్యులను సంతోషపెట్ట గోరుచున్నానా? నేనిప్పటికిని మనుష్యులను సంతోష పెట్టువాడనైతే క్రీస్తు దాసుడను కాకయేపోవుదును" (గలతీయులకు 1:10). అదే సమయంలో, యితరులను సంతోషపెట్ట ప్రయాసపడ్డాడు. అతడు యిలా వ్రాశాడు, "ఈలాగు నేను కూడ స్వప్రయోజనమును కోరక, అనేకులు రక్షింపబడవలెనని వారి ప్రయోజనమును కోరుచు, అన్ని విషయములలో అందరిని సంతోషపెట్టుచున్నాను" (1 కొరింథీయులకు 10:33). ఈ రెండింటి మధ్య వ్యత్యాసమేమి? "మనుష్యులను సంతోషపెట్టువాని" ప్రాథమిక ఉద్దేశం – ఎదుటివారిని ఉబ్బించియైనా, దోషంతో రాజీపడియైనా – "యితరుల మన్ననలను" పొందడమే. దానికి భిన్నంగా, ఇతరులను సంతోషపెట్టడమంటే సత్యాన్ని రాజీపడజేయకుండునంతమట్టుకు మన సొంత యిష్టాలను యితరుల ఆత్మ సంబంధమైన అవసరతలకు లోబరచడం.

### క్రీస్తు యిలా చేశారు గనుక (3, 4 వచనాలు)

మనం అలా స్వార్థ రహితంగా ఎందుకు ఉండాలి? క్రీస్తువారు అలాగున్నారు గనుక: "క్రీస్తు కూడ తన్నుతాను సంతోషపరచుకొనలేదు" (3ఎ వచనం). క్రీస్తువారి

ప్రాథమిక ఉద్దేశం తన తండ్రిని సంతోషపరచడమే. "ఆయన కిష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును" (యోహాను 8:29) అని యేసు అన్నారు. ఏదియెలాగున్నా, దీనితో సన్నిహితంగా ముడివేయబడింది, మానవాళి యొక్క మేలు మరియు క్షేమాభివృద్ధి కొరకు వ్యక్తిగతమైన తన సౌభాగ్యమును సౌఖ్యాన్ని వదులుకొనడం (ఫిలిప్పీయులకు 2:6–8 చూడు).

పౌలు తరచుగా చేస్తున్నట్టు, పాత నిబంధనలోని సరియైన లేఖన భాగాన్ని తన చర్చిలోనికి చొప్పించాడు: "నిన్ను నిందించువారి నిందలు ఆయన మీద పడెను అని వ్రాయబడినట్టు" (రోమా 15:3బి). ఈ కొటేషన్ కీర్తన 69:9నుండి తీయబడింది. దేవుని వెంటాడినందున, తన మీదికి వచ్చిన అవమానాన్ని దావీదు గుర్తు చేసికొంటున్నాడు: "నిన్ను [దేవుని] నిందించినవారి నిందలు ["అవమానాలు"; NIV] నామీద పడెను [దావీదు]." దైవ ప్రేరేపితులగు సువార్తికులు ఉపదేశకులు ఈ కీర్తనలో దావీదు కుమారుడైన క్రీస్తు యొక్క ముందు ఛాయా రూపాన్ని చూచారు (మత్తయి 1:1).[8] దేవుని చిత్తాన్ని జరిగించడానికి మెస్సీయ ఈ లోకానికి అవతరించినప్పుడు, క్రీస్తు అవమానపరచబడతారని సూచించడానికి పౌలు ఈ లేఖన భాగాన్ని వినియోగించాడు. MSG ఈ తలంపును యిలా పట్టుకుంది: యేసు వచ్చినప్పుడు, "బాధింపబడినవారి బాధలను ఆయన తీసికొన్నారు." నీవు, నేను అలా చేయాలని అందు గుప్తమైయుంది. క్రీస్తు మన మాదిరియు, మన ఉద్దేశమునైయున్నారు.[9]

వచనం 4లో పౌలు పాత నిబంధన ఉపయోగాన్ని డిఫెండ్ చేయడానికి ఆగాడు. రోమా పత్రిక పఠనంలో, తన ఉద్దేశాన్ని ఉదహరించడానికి, స్థాపించడానికి, స్థిరపరచ డానికి పాత నిబంధనను పౌలు తరచుగా వాడినట్లు మనం చూచాం. రోమా 15:3–12లో పౌలు కీర్తన 69నుండి కోట్ చేయడం మాత్రమే గాక, యింకా యితరమైన నాలుగు పాత నిబంధన లేఖనాలను సూచించాడు. అలా చేయడంలో అతడు రైటు అని వచనం 4 నొక్కి చెప్పుతుంది: "ఏలయనగా ఓర్పువలనను, లేఖనములవలని ఆదరణ వలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవి మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడెను."

"పూర్వమందు వ్రాయబడినవి" అనేది పాత నిబంధన అని మనం పిలిచేదాన్ని సూచిస్తుంది. "ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో దాని విషయమై చనిపోయినవారమై, ధర్మశాస్త్రమునుండి విడుదల పొందితిమి" అని పౌలు అధ్యాయం 7లో చెప్పాడు (6 వచనం). క్రైస్తవులకు పాత నిబంధన విలువలేనిదని దీని అర్థం కాదు. పౌలు ప్రకారము పాత నిబంధన మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నది. క్రొత్త నిబంధనను గ్రహించి దాన్ని ఉపయోగపెట్టుకొనడానికి పాత నిబంధనతో మనకు పరిచయమై యుండడం అవసరం.[10]

పాత నిబంధననుండి మనం నేర్చుకునే ఒక పాఠం "ఓర్పు" ("సహనము," NIV). "పట్టువీడనివారు దేవునిచే ఎలా సహాయం పొందారో" లేఖనాలు తెలుపుతున్నాయి (రోమా 15:4; JB). నమ్మకమైనవారు దేవుని దీవెనను పొంది "ప్రోత్సాహము" ఆదరణ పొందినట్లు మనం చదువుతాం. తత్ఫలితంగా, ఏమి సంభవించినా సరే,

నమ్మికతోను, "నిరీక్షణతోను" భవిష్యత్‌వైపు మనం చూడగలుగుతున్నాం.

**మనము కలిసి ఆరాధించగలుగునట్లు (5, 6 వచనాలు)**

5, 6 వచనాలలో, ఐక్యత కొరకు పౌలు హృదయపూర్వకమైన ప్రార్థనను మధ్యలో చేర్చాడు: "మీరేకభావము గలవారై యేకగ్రీవముగా మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రి యగు దేవుని మహిమపరచు నిమిత్తము క్రీస్తుయేసు చిత్తప్రకారము ఒకనితో నొకడు మనస్సు కలిసినవారైయుండునట్లు ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు మీకు అనుగ్రహించును గాక." "ఓర్పునకును ఆదరణకును[11] కర్తయగు దేవుని" రెఫరెన్సుతో ప్రార్థన ఆరంభమయ్యింది (5ఎ వచనం). ఓర్పునకును, ఆదరణకును కర్తయగు దేవుడు ఆయా మార్గాల్లో మనకు సహాయం చేస్తాడు; కాని, ఈ సందర్భంలో, లేఖనముల ద్వారా మనలో దేవుడు ఓర్పును ఆదరణను నిర్మించుతున్నట్టు పౌలు సూచిస్తున్నాడు.

తన పాఠకులను దీవించిన దేవుడు "ఒకనితో నొకడు మనస్సు కలిసినవారై యుండునట్లు" చేయును గాక అంటూ పౌలు ప్రార్థించాడు (5బి వచనం). "దేవుడు మీ మధ్య మీకు ఏకాత్మను దయచేయును గాక" అని NIV అంటుంది. "ఒకనితో నొకడు సమైక్యత గలవారైయుండునట్లు[12] దేవుడు దయచేయును" గాక అని RSV అంటుంది. హృదయంలోను, మనస్సులోను మనము ఏకమైయుండాలని దేవుడు వాంఛిస్తున్నాడు.

"ఏకభావము గలవారై యేకగ్రీవముగా" ఉండుడి అనడంలో పౌలు యొక్క నిజమైన భావమేమైయుంటుంది? ఒకే సంగతిని విశ్వసించే ఒకే ఉపదేశం చేయండి అని దాని భావమైయుండవచ్చు (అట్టిది విలువైన ప్రయాసయే; ఎఫెసీయులకు 4:4–6 చూడు) – అయితే పౌలు యింకను అభిప్రాయాల విషయం చర్చిస్తున్న సంగతి గుర్తుంచుకోవాలి అవసరంలేని విషయాలలో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికిని, క్రైస్తవులు "ఏక భావము గలవారై యేకగ్రీవముగా ఉండుడని" ఈ లేఖన భాగంలో అపొస్తలుడు బతిమాలుతున్నాడు. మనం నేర్చుకోవలసిన పాఠం యిక్కడుంది: "ఏక మనస్సు కలిగియుండడానికి" ప్రతి విషయంలోను మనం ఏకీభవించనవసరం లేదు. ప్రతి విషయంలో మనం ఏకీభవింపవలసి వస్తే ఏకత్వమనేది అసాధ్యమౌతుంది. (అభిప్రాయ భేదాలు లేని గుంపు ఉన్నట్టు నేనెక్కడా చూడలేదు.)

"ఏక భావముగలవారమై యేకగ్రీవముగా" మనం ఎలా ఉండగలం (5 వచనం; KJV)? ప్రభువైన యేసు అడుగుజాడలయందు నడుచుకొనడంవలన. "యేసుక్రీస్తు చిత్త ప్రకారము" అని వచనం 5సి అంటుంది. ఈ ప్రయోగానికి పలు రకాలైన అర్థాలుండవచ్చు. అందులో, "క్రీస్తుయేసు ఉపదేశం ప్రకారం" లేదా "యేసుక్రీస్తు యొక్క యిష్ట ప్రకారం" అనేవి చేర్చబడియుండవచ్చు (యోహాను 17:20–23 చూడు). "యేసుక్రీస్తు యొక్క మాదిరి ప్రకారము" అనేదాన్ని నేను యిష్టపడుతున్నాను. "ఏక మనస్సు కలిగియుండడానికి" మార్గం, యేసు యొక్క మాదిరిని అనుసరించి నడుచు కొనడమే. తన్నుతాను సంతోషపరచుకొనడం కంటే యితరులను సంతోషపరచాలనే ఎక్కువ అక్కరగలవాడాయన.

"ఏక మనస్సు కలిగియుండడం" ఎందుకు ప్రాముఖ్యం? దీన్ని ప్రార్థనా పూర్వకంగా

ఆలోచించు: “ఒకనితో నొకడు మనస్సు కలిగియుండేది మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియగు దేవుని మహిమపరచు నిమిత్తము” (రోమా 15:6). “ఒక్క మనస్సుతోను ఏక కంఠంతోను మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియైన దేవుని మహిమ పరచునట్లు” అని NEB అంది. మనం ఆరాధించవలసినట్టు ఆరాధించడానికి ఏక మనస్సు అత్యవసరమైయుంటుంది. ఆరాధికుల హృదయాల్లో విరోధ భావము కన్నా ఆరాధనను లయపరచేది మరేది ఉండదు.

“ఏక స్వరముతో” దేవుని మహిమపరచడాన్ని గూర్చి నేను చదువుతుండగా, నా మనస్సు ఆ ప్రయోగాన్ని “harmony” తో కలిపి కట్టింది (5 వచనం; RSV). నేను హై స్కూలులో ఉన్నప్పుడు పెద్దవాళ్లతో కలిసి పాడాను. మా స్వరాలన్నీ కలిపి సమైక్యతతో పాడాం, శ్రోతలు మమ్మును యిష్టపడ్డారు. దురదృష్టవశాత్తు, ఆ సంవత్సరాంతంలో రాష్ట్రీయ పోటీలో, మాలో ఒకరు శృతి తప్పి పాడారు. (అది నేనా? నాకు తెలియదు.) స్వర సమ్మేళనకు బదులు భేదమేర్పడింది. శ్రవ్య మాధుర్యంగా ఉండడానికి బదులు, మా కచ్చేరి చెవులను బాధించింది, నరాలను తెంపివేసిందిగా ఉంది. మన తోటి క్రైస్తవులతో ద్వేష పూరితంగా మనం ఆరాధనకు వచ్చినప్పుడు, స్వర సమ్మేళనం లేకుంటే చెవిని పాట ఎంతగా బాధిస్తుందో ఆలాగే ఆత్మలో ఏకత్వం లేకపోవడం దేవుని బాధిస్తుంది.

7నుండి 13 వచనాలకు మనం జరుగక ముందు, స్థానిక సంఘంలోని భేదాభిప్రాయాలు ఎలా నిర్వహించాలని పౌలు తలంచాడో దాన్ని నేను నొక్కి చెప్ప గోరుతున్నాను. ఇద్దరు క్రైస్తవులు గట్టిగా భేదాభిప్రాయాలు కలిగియున్నప్పుడు, సమస్య పరిష్కరింపబడే ఒకే ఒక మార్గం – Dale Hartman పిలిచినట్టు “భౌగోళిక పరిష్కారం”: “నా యిష్టం జరుగకపోతే, నేను విడిచి వెళ్లతా.”[13] రోములో ఎవరో ఒకరు ఆలాటి ప్రతిపాదన చేసినట్టు నేను ఊహిస్తున్నా, “మాంసం తినే విషయంలోను దినాలు ఆచరించే విషయంలోను ఏకీభావము కుదరదు గనుక గుంపులుగా విడి పోదాం అన్నట్టుంది. మాంసం తినే స్థానిక సంఘం దినాలు ఆచరించని స్థానిక సంఘం కూడా అయ్యుండవచ్చు.” పౌలు యొక్క పరిష్కారం అది కాదు. అభిప్రాయాల విషయంలో భేదాలున్నా, అహము కంటె యితరులను “ఆనందింపజేయ” నేర్చుకొని క్రైస్తవులు సర్దుకొని పోవలసియుంటుంది. అప్పుడు ‘*ఒక్క స్వరముతో*” “దేవుని … మహిమపరచగలం”! (నొక్కి చెప్పింది నాది).

## యితరులను అంగీకరించు (15:7-13)

### క్రీస్తువారు చేసింది యిదే గనుక (7 వచనం)

ఈ చర్చ యొక్క ఆరంభమందు, “విశ్వాసమందు బలహీనుడైనవానిని చేర్చుకొనుడి” అని పౌలు “బలవంతులకు” తెలిపాడు (14:1). “ఒకరినొకరు అంగీకరించుడని” యిక్కడ అతడు క్రైస్తవులను బతిమాలుతున్నాడు (15:7ఎ). గతంలో గుర్తించినట్టు, “చేర్చుకొనుట” అంటే “హృదయపూర్వకంగా అంగీకరించడం” అని తెలుపుతోంది[14] – లూకా 15లోని

తండ్రి తన కుమారునికి యిచ్చిన ఆహ్వానం వంటిది. (తన తండ్రికి బదులు తప్పిపోయిన వాడు మార్గంలో తన అన్నను కలిసికొంటే ఏమైయుండేది? అతడు వెనుకకు తిరిగి మరల పందులను కాచే పనికే వెళ్లియుండేవాడు. మన తోటి క్రైస్తవులకు "అన్న యొక్క ఆహ్వానాన్ని" యిచ్చిన నేరాన్ని చేసియుంటామా?)

క్రీస్తువారి అడుగు జాడలయందు నడుచుకొనడానికి యితరులను చేర్చుకొన నేర్చుకొనడం అవసరమైన భాగమైయుంది. పౌలు యిలా అన్నాడు, "కాబట్టి క్రీస్తు మిమ్మును చేర్చుకొనిన ప్రకారము ... మీరును ఒకనినొకడు చేర్చుకొనుడి[15]" (7ఎ, బి వచనం). మన బలహీనతలతోను లోపములతోను యేసు మనలను అంగీకరిస్తారు. "దేవునికి మహిమ కలుగుటకై," మన దేవుడు ఎంత కనికరము గలవాడో ప్రదర్శించునట్లు ఆయన యిలా చేశారు (7సి వచనం; 9 వచనం చూడు). ఆలాగే మనం ఒకరితోనొకరం చేర్చుకొనినప్పుడు, దేవుని మహిమపరచుటయైయుంటుంది. గుప్తమైయున్న తీర్మానాన్ని ఆలోచించు: మనం ఒకరినొకరు అంగీకరించక పోయినట్ట యితే, దేవుడు మహిమపరచబడడు.

**ఇది దేవుని చిత్తమైనందున (8–11 వచనాలు)**

"క్రీస్తు మనలను చేర్చుకొనెనని" పౌలు చెప్పినప్పుడు, యూదులను అన్యజనులను చేర్చుకొనినట్టు అతడు చెప్పుతున్నాడు: "... దేవుడు సత్యవంతుడని స్థాపించుటకును, *అన్యజనులు* ఆయన కనికరమును గూర్చి దేవుని మహిమపరచుటకును క్రీస్తు సున్నతి గలవారికి [*యూదులకు*] పరిచారకుడాయెను" (8, 9ఎ వచనాలు; నొక్కి చెప్పింది నాది). ఒకరినొకరు చేర్చుకొనుడనే తన చర్చను కొనసాగించడంలో, పౌలు యికను "బలవంతులు" "బలహీనులనే" పదాలను వాడగోరలేదు; దానికి బదులు యూదులు అన్యజనులు అని అతడు మాట్లాడసాగాడు. ఒక ప్రత్యేకమైన విషయంలో ఏ గుంపు "బలవంతులు," ఏ గుంపు "బలహీనులు" అయ్యున్నా, వారిలో ఒకరినొకరు చేర్చుకొన నేర్చుకోవలసిందిగా అతడు కోరాడు. 8నుండి 11 వచనాలవరకు, వారాలాగు చేయడం వారిపట్ల దేవుని చిత్తమైయున్నట్టు అతడు స్థిరపరచాడు.

మొదట యూదులను చేర్చుకోమని పౌలు మాట్లాడాడు: "క్రీస్తు సున్నతి గలవారికి పరిచారకుడాయెను అని నేనంటున్నానన్నాడు" (8ఎ వచనం). "మనుష్యకుమారుడు సేవ చేయించుకొనుటకు రాలేదు గాని సేవ చేయుటకును ... వచ్చారు" (మత్తయి 20:28ఎ). ఆ భూ నివాస కాల పరిచర్య తన తోటి యూదులపై కేంద్రీకరింపబడి యుండింది (మత్తయి 10:5 చూడు). ఆ పరిచర్య "దేవుని సత్యము పక్షంగా [*huper*] జరిగింది" (రోమా 15:8బి) – అంటే, "దేవుని వాగ్దానాలు సత్యమైనవని స్థాపించ డానికి"[16] "పితరులతో [అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు అనువారితో] చేయబడిన దేవుని వాగ్దానములు సత్యమైనవని స్థాపించడానికి" క్రీస్తువారు అవతరించారు.

తరువాత, అన్యజనులను చేర్చుకొనడంవైపు పౌలు తిరిగాడు. యేసు భూలోకానికి అవతరించడంలోని మరొక ఉద్దేశం, "తన కనికరమును బట్టి అన్యజనులు దేవుని మహిమపరచేలాచేయడానికి" (9ఎ వచనం). యూదులకనుగ్రహింపబడినట్టు అన్యజను

లకు వ్రాతరూపకమైన వాగ్దానాలు యివ్వబడలేదు; అయినప్పటికిని, ఆయన తన కృపా ఏర్పాటులో వాటిని చేర్చాడు. "ఆయన కనికరమునుబట్టి దేవుని మహిమపరచడానికి" వారికి అనేక కారణాలున్నాయి.

అప్పుడు పౌలు నాలుగు పాత నిబంధన మూల వాక్యాలనుండి కోట్ చేశాడు[17] ఒక దినాన యూదులు అన్యజనులు కలిసి "ఏక స్వరంతో" "దేవుని మహిమపరచుదురన్న" ఉద్దేశం ఆయన ఎల్లవేళలా కలిగియున్నట్టు అవి చూపుతున్నాయి. కీర్తన 18:49ని[18] కోట్ చేయడం వలన దీన్ని ఆరంభించాడు. అందులో అన్యజనుల మధ్య యూదుడు దేవుని స్తుతించడాన్ని చిత్రిస్తుంది: "ఈ హేతువుచేతను అన్యజనులలో నేను నిన్ను స్తుతింతును; నీ నామ సంకీర్తనము[19] చేయుదును" అని వ్రాయబడియున్నది (రోమా 15:9బి).

తరువాత అతడు ద్వితీయోపదేశకాండము 32:43ను కోట్ చేశాడు, అక్కడ యూదులతో పాటు అన్యజనులు సంతోషించుతున్నట్టు మోషే చిత్రించాడు: "మరియు, 'అన్యజనులారా, ఆయన ప్రజలతో సంతోషించుడి' " అని చెప్పియున్నాడు (రోమా 15:10). తరువాత లేఖన భాగము కీర్తన 117:1 అందులో సమస్త జనులు - యూదులు అన్యజనులు దేవుని స్తుతించునట్లు కోరబడ్డారు: " 'సమస్త అన్యజనులారా, ప్రభువును స్తుతించుడి సకల ప్రజలు ఆయనను కొనియాడుదురు గాక'[20] అనియు చెప్పబడియున్నది" (రోమా 15:11).

చివరి కొటేషన్ యెషయా 11:10నుండి, అన్యజనులపై ఏలుబడి చేసి వారిని దీవించు యూదుని గూర్చి మాట్లాడబడింది: "మరియు యెషయా[21] యీలాగు చెప్పుచున్నాడు, 'యెష్షయిలోనుండి వేరు చిగురు, అనగా అన్యజనుల నేలుటకు లేచువాడు వచ్చును; ఆయనయందు అన్యజనులు నిరీక్షణ యుంచుదురు' " (రోమా 15:12). అటు యెషయా, యిటు పౌలుచే ఉపయోగించబడిన "యెష్షయి వేరు" అను ప్రయోగం "యెష్షయి మూలమైయున్నట్టు" సూచిస్తుంది.[22] యెష్షయి దావీదుకు తండ్రి (1 సమూయేలు 16:5-13; మత్తయి 1:6), యేసు వారి యూదుల సంబంధమైన పితరుడు (మత్తయి 1:1; 21:9). యేసు విశ్వసించిన యూదులకు మెస్సీయయు, విశ్వసించిన అన్యజనులకు ప్రభువునైయున్నారు. క్రీస్తునందే మనకు నిరీక్షణ ఉంది.

"లేఖనాలు సమస్త వివాదములకు అంతమైయుంటాయని పౌలు తలంచాడు."[23] యూదులు తమ లేఖనాలను మూడు విభాగాలుగా అమర్చారు: ధర్మశాస్త్రము (Torah), ప్రవక్తలు, మరియు రచనలు. పౌలు కొటేషన్లలో ఒకటి ధర్మశాస్త్రంనుండి వచ్చింది (ద్వితీయోపదేశకాండము 32), ఒకటి ప్రవక్తలనుండి (యెషయా 11), మరియు వాటిలో రెండు రచనలనుండి (కీర్తన 18 మరియు 117). ఈ రకమైన మూలాలను ఉపయోగించడంవలన, దేవుడు యూదులనంగీకరించడం (చేర్చుకొనడం) లేఖనాలన్నీ స్థిరపరచుతున్నాయని అపొస్తలుడు నొక్కిచెప్పాడు. గనుక యూదులలోనుండి క్రైస్తవులైన వారిని అన్యజనులలోనుండి క్రైస్తవులైనవారు చేర్చుకొనుటయు, అన్యజనులలోనుండి క్రైస్తవులైన వారిని యూదుల్లోనుండి క్రైస్తవులైనవారు చేర్చుకొనుటయు జరగాలి.

**గనుక దేవుడు మనలను దీవిస్తాడు (12, 13 వచనాలు)**

ప్రార్థనా కోర్కెతో ఈ చర్చ ముగించబడుతుంది. "ఆయనయందు అన్యజనులు నిరీక్షణ యుంచుదురు" అని పౌలు యెషయానుండి కొటేషన్ అంతం చేశాడు (12 వచనం). తరువాత, "నిరీక్షణ" మాట పట్టుకొని, యిలా అన్నాడు, "కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపునుగాక" (13 వచనం).

14:17 తమ ప్రాధాన్యతలను చక్కపరచుకొనవలెనని పౌలు పాఠకులను కోరు తున్నాడు: "దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని *నీతియు సమాధాన మును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది*" అని అతడన్నాడు (నొక్కి చెప్పింది నాది). 14:17లోని అనేక కీలకమైన పదాలు 15:13లో ప్రతిధ్వనించాయి: "... మీరు *పరిశుద్ధాత్మ శక్తి* పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారమగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపును గాక" (నొక్కి చెప్పింది నాది). అభిప్రాయ భేదములన్నింటిని తన పాఠకులు పరిష్కరించు కొందురు గాక అని పౌలు ప్రార్థించలేదు. కాని వారు మరి యెక్కువ ప్రాధాన్యమైన విషయములలో, అంటే సంతోషము, సమాధానము, నిరీక్షణ అనువాటి విషయంలో దీవించబడుదురు గాక అని ప్రార్థించాడు.

పైగా, వారు "విస్తారమైన నిరీక్షణ గలవారమైయుండాలని" అతడు ప్రార్థించాడు. "విస్తారమైన" అని తర్జుమా చేయబడిన పదం (*perisseuo*) *perisseia* అనే క్రియా రూపంనుండి వచ్చింది, అంటే, "విస్తారమైన పరిమాణం, సాధారణమైన దానిని మించినది."[24] "విస్తారమైన నిరీక్షణతో పొర్లి పారుదురు గాక" అని AB అంటుంది.

మరల, పౌలు దైవికము, మానవత్వమనే రెండింటిని నొక్కి చెప్పాడు. విశ్వాసంచేత సద్వినియోగం చేసికొన్న దేవుని శక్తి ద్వారా తన ప్రార్థన జవాబు పొందుతుందని అతడు సూచించాడు. అతడు మొదట విశ్వాసాన్ని ప్రస్తావించాడు: "దేవుడు మిమ్మును సకల ఆనందముతోను సమాధానముతోను దీవించును గాక." "తనయందలి *విశ్వాసము మూలముగా* దేవుడు మిమ్మును సమస్త సంతోషముతోను, సమాధానముతోను నింపును గాక" అని TEV అంది (నొక్కి చెప్పింది నాది). R. C. Bell యిలా రాశాడు, "సమస్తము 'నమ్మకము' మీద ఆధారపడియుంటుంది; క్రైస్తవ్యం యొక్క మానవ పక్షం లోతైన స్థిరమైన ఆ గ్రానైట్ పొరమీద నిలుస్తుంది. 'నమ్మట నీవలనైతే, నమ్మువానికి సమస్తమును సాధ్యమే' [మార్కు 9:23], కాని అతడు నమ్మేవరకు ఏ ఒక్క విషయం కూడ సాధ్యం కాదు."[25] తరువాత పౌలు దేవునిపై నొక్కి చెప్పి ముగిస్తున్నాడు: "పరిశుద్ధాత్మ శక్తి" చేత – అంటే, క్రైస్తవులయందు నివసించి వారిని బలపరచే దేవుని ఆత్మచేత (రోమా 8:9, 26). దేవుని సహాయముతో, ఈ జీవిత కాలంలో సంతోషము, సమాధానము, రేపటిని గూర్చిన నిరీక్షణ మనం కలిగియుందము.

## ముగింపు

"యేసుని అడుగుజాడలయందు నడుచుకో."[26] ఎల్లవేళలా యిది అంత సులభం కాదు. లోతుగా పడిన హిమపాతంలోగుండా చిన్న బాలుడు తన తండ్రిని వెంబడిస్తున్నట్టు నా మనస్సులో నేను దీన్ని చిత్రిస్తున్నాను. తన తండ్రి కాలి గురుతులలో తన కాలు పెట్టాలని ఆ చిన్నారి కాలు చాపుతున్నాడు. యేసు అడుగుజాడలలో నడవడానికి మనం అడుగువేసినయెడల దానికి తగినవారంగా ఉంటాం. మన చుట్టునున్న ప్రజలకు అది క్షేమకరం, మరియు ప్రభువు సంఘానికది క్షేమకరం.

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

ఈ పాఠం చివర క్రైస్తవులవ్వడానికి ప్రభువు ఆహ్వానాన్ని నీవు యిచ్చినట్టయితే, బాప్తిస్మం పొందడానికి ప్రభువు మైళ్లు తరబడి నడిచినట్టు నీవు సూచింపవచ్చు (గలిలయనుండి యోహాను బాప్తిస్మమిచ్చే చోటువరకు బహు దూరం; మత్తయి 3:13). యేసు అడుగుజాడలలో నీ శ్రోతలు నడువగోరినట్టయితే, వారు మొదట ఆయనను బాప్తిస్మపు నీళ్లలోనికి వెంబడించాలి.

"ఐక్యత కొరకు విన్నపం" అనేది ఈ పాఠానికి మరొక పేరైయుండవచ్చు. పాఠం యొక్క చర్చనీయాంశంగా మన మూల వాక్యంలోనుండి పలు విషయాలను తీయవచ్చు. దేవుని ఆరాధించుట స్తుతించుట మీద నొక్కి చెప్పవచ్చు (6, 9–11 వచనాలు). నిరీక్షణ మీద నొక్కి చెప్పవచ్చు[27] (4, 12, 13 వచనాలు).

---

సూచనలు

[1]Charles Sheldon, *In His Steps* (N.p., 1896; reprint, Nashville: Broadman Press, 1935). [2]W-W-J-D ("What Would Jesus Do?") అనే ప్రయోగం అమెరికాలోని యౌవనులు ఎరుగరు. మీ చదువరులకు పరిచయమున్నయెడల వివరించు. [3]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 455. [4]The KJV has "debtor" or "debtors" in those verses. [5]Vine, 52. [6]"పొరుగువాడు" అని పౌలు యిక్కడ ఉపయోగించింది ఎక్కువైన వర్తింపు కావచ్చు. [7]"బలహీనుడైన' ' సహోదరుని ఎలా "క్షేమాభివృద్ధిపరచాలో" పౌలు వివరించలేదు. అతని గ్రహింపు అభివృద్ధి చెందే కొలది అతనికి ఓర్పుతో, ప్రేమపూర్వకంగా హెచ్చరించుట అవసరం. [8]ఆది క్రైస్తవులు కీర్తన 69ని మెస్సీయకు సంబంధించిన కీర్తనగా భావించారు. (అది మత్తయి 27:34; యోహాను 2:17; 15:25; అపొస్తలుల కార్యములు 1:20; మరియు రోమా 11:9, 10లో కోట్ చేయబడింది.) [9]Adapted from Charles Hodge, *Romans,* The Crossway Classic Commentaries (Wheaton, Ill.: Crossway Books, 1993), 378. [10]"క్రైస్తవులు పాత నిబంధనను ఉపయోగించడం (15:4)" అనే పాఠమును ఈ పుస్తకములో చూడు.

[11]"ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు" అనేది దేవుని గుణలక్షణాలను సూచిస్తాయి. కాని దేవుడు అనుగ్రహించు దీవెనలకు – ఓర్పు, ఆదరణ అనేవి సందర్భాన్ని బట్టి సరిపోతాయి. [12]5వ వచనంలో "harmony" అనే పదాన్ని AB మరియు MSG కూడా వాడాయి. [13]Dale Hartman, sermon on conflict resolution preached at Eastside church of Christ, Midwest City, Oklahoma, 28 March 2004. [14]Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing

Co., 1988), 502. [15]... "us" లేక "you" ఉపయోగించినా "లేఖన భాగం యొక్క ప్రాథమిక భావం ఒక్కటే! Bruce Metzger యిలా వ్రాశారు, "మీరు" అనే బహువచనం యొక్క ప్రయోగానికి అధిక అధారం ఉంది. అది యితర లేఖనాలతో సామరస్యం కలిగి ఉంది (5–7 వచనాలు)." (Bruce Metzger, *A Textual Commentary on the Greek New Testament,* 2nd ed. [New York: United Bible Societies, 2000], 473). [16]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 2d ed., rev. William F. Arndt and F. Wilbur Gingrich (Chicago: University of Chicago Press, 1957), 846. [17]గ్రీకు పాత నిబంధన తర్జుమాయైన సెప్టుజెంట్‌లోని వాక్యభాగం. పాత నిబంధనలోని ఈ వాక్యభాగం యొక్క సంధర్భాన్ని చదివి అర్థాన్ని గ్రహించవచ్చు. [18]2 సమూయేలు 22:50 కూడ చూడు. [19]"Sing" అనేది *psallo* నుండి వచ్చింది. [క్రొత్త నిబంధనలో] దాని అర్థం "to sing praises" (*The Analytical Greek Lexicon* [London: Samuel Bagster & Sons, 1971], 441). [20]"Praise" అనడానికి బదులు "sing praises" లేక దాన్ని పోలినదాన్ని వాడారు (NIV; JB; NCV).

[21]హెబ్రీ పేరైన "యెషయాకు" మారుగా "Esaias" అనే గ్రీకు తర్జుమా KJVలో ఉంది. [22]Morris, 506. [23]Jim McGuiggan, *The Book of Romans,* Looking Into The Bible Series (Lubbock, Tex.: Montex Publishing Co., 1982), 419. [24]Vine, 5-6. (నొక్కి చెప్పింది నాది.) [25]R. C. Bell, *Studies in Romans* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1957), 176. [26]పాఠములోని ముఖ్య సత్యాలను వివరించుటకు కొంతసేపు యిక్కడ ఆగు. [27]"నిరీక్షణవలన జీవించుట (8:17–25)" అనే పాఠాన్ని *రోమీయులకు, 3వ* పుస్తకంలో రివ్యూ చేయి.